నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 15(ఆంధ్రజ్యోతి): చెట్లకొమ్మల తొలగింపు పనుల కోసం టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్, బాలాజీనగర్ సెక్షన్ల పరిధిలోని ఈ కింది ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఏఈలు వాణి, భీమలింగప్ప వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

వసంతనగర్‌లో..

భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-2, వసంతనగర్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, గోకుల్ ప్లాట్స్‌లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

బాలాజీనగర్‌లో..

కేపీహెచ్‌బీ 15వ ఫేజ్, కైత్లాపూర్, శ్రీరామ్ నగర్, రాఘవేంద్ర బస్తీలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్, లక్కీ రెస్టారెంట్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండని తెలియజేశారు.



ఇందిరాపార్కు వద్ద కార్యకర్తలతో సబీహ బేగం

బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాడతాం

- అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, జూలై 15(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహ బేగం మంగళవారం ఇందిరా పార్కు వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. బీసీలకు న్యాయం జరగాలంటే పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని, బీసీలకు 42, మహిళలకు 32 శాతం రిజర్వేషన్లను తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీఓల పేరిట బీసీలకు ద్రోహం తలపెడితే ఊరుకునేది లేదని, బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆడుతున్న డ్రామాలను ప్రజలు నమ్మరని, దమ్ముంటే కేంద్రంతో పోరాడి బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఐలయ్య, వీరారెడ్డి, యోగిరాజ్ స్వామి, నాగుల సత్యం, మల్లేష్, డానియెల్, బాబి, లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా బండి రమేష్ జన్మదిన వేడుకలు



కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న గాదె శివచౌదరి

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 15(ఆంధ్రజ్యోతి): టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీలో మంగళవారం కేక్‌కట్ చేశారు. పారిశుధ్య కార్మికులు, పేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆల్విన్‌కాలనీలోని రాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, గాలి బాలాజీ, మూర్తి, తమ్మినేని ప్రవీణ్‌కుమార్, నితీష్ గౌడ్, జ్యోతి, సంధ్య, కల్పన, బండి సుధ, హరిప్రసాద్ నాయుడు, ప్రకాష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బోనాలను ఘనంగా జరుపుకోవాలి

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- ఆలయాల కమిటీ సభ్యులకు నిధుల చెక్కులు అందజేత



ఆలయాల కమిటీ సభ్యులకు చెక్కులు పంపిణీ చేసిన అనంతరం వారితో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు

హైదర్‌నగర్, జూలై 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా చూస్తుందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను పలు ఆలయ కమిటీ సభ్యులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 92 దేవాలయాలకు రూ.30,61,000 పంపిణీ చేశామని, అందరూ కలిసికట్టుగా సోదర భావంతో వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఆలయాల వద్ద ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని ఆలయాల కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో ఈవో సత్యనారాయణ, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, నాయకులు రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

హఫీజ్‌పేట డివిజన్ సాయినగర్ డబుల్‌బెడ్‌రూం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే గాంధీని వివేకానందనగర్‌లోని ఆయన నివాసంలో కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయించినందుకు అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల సముదాయాలకు ప్రహరీ నిర్మించాలని, వీధి దీపాలు, సీసీ రోడ్డు, తాగునీటి బోరు వేయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. త్వరలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల సముదాయంలో పర్యటించి అన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ కల్యాణోత్సవం



ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసంలో నిర్వహించే రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దయార్‌గూడలో రేణుక ఎల్లమ్మను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు విష్ణు పాల్గొన్నారు.

20న చిత్తారమ్మ బోనాలు..

కూకట్‌పల్లి సీతారామచంద్రస్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన చిత్తారమ్మ దేవాలయంలో ఈ నెల 20 బోనాల వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. బోనాల ఉత్సవాలకు సంబంధించి బుధవారం చిత్తారమ్మ ఆలయంలో ఉదయం 9 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నామని, భక్తులు హాజరుకావాలని కోరారు.

శంకరమఠంలో సాక్షీరూపానంద ప్రవచనాలు

అల్లాపూర్, జూలై 15(ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్ మోతీనగర్‌లోని శారద శంకరమఠంలో మంగళవారం నుంచి ఐదు రోజులపాటు 'శ్రీమద్భగవద్గీత - పురుషోత్తమ ప్రాప్తి యోగం - 15వ అధ్యాయం' పై చిన్మయ మిషన్ స్వామి సాక్షిరూపానందచే ప్రవచన కార్యక్రమాలు జరుగుతున్నాయని మఠం ప్రతినిధి సీఎస్ఆర్ మూర్తి తెలిపారు. శనివారం వరకు జరిగే ఈప్రవచన కార్యక్రమాలు సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు కొనసాగుతాయని మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు.

సాంకేతికతలో పురోగతి సాధించాలి: జయేష్ రంజన్

అల్వాల్, జూలై 15(ఆంధ్రజ్యోతి): బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజేస్ సహకారంతో మంగళవారం వరల్డ్ యూత్ స్కిల్స్ డే-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన యూత్ అడ్వాన్స్‌మెంట్, టూరిజం అండ్ కల్చరల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ మాట్లాడుతూ.. సాంకేతిక పురోగతిని సాధించడం ద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఉచిత ఆన్‌లైన్ కోర్సులను ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్రపతి నిలయం మేనేజర్ డాక్టర్ రజనీప్రియ మాట్లాడుతూ.. భారతదేశ యువత భవిష్యత్‌ను తీర్చిద్దిడానికి, ఉపాధిని పెంపొందించడానికి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో ఏఐ ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు.

ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ



మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న నర్స పవన్, స్వర్ణ

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 15(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ కేపీహెచ్‌బీ డివిజన్ ఉపాధ్యక్షురాలు స్వర్ణ 4వ ఫేజ్‌లోని ఇద్దరు పేద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా మోదీ సుపరిపాలన కన్వీనర్ నర్స పవన్ జన్మదినం సందర్భంగా పేదలకు స్వయం ఉపాధి కల్పించడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు, పేదలు ఆర్థికంగా ఎదిగేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తుందన్నారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలన్నారు.

డివిజన్ అభివృద్ధే ధ్యేయం: కార్పొరేటర్ సతీష్



రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సతీష్‌గౌడ్‌తో కాలనీవాసులు

కూకట్‌పల్లి, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఫతేనగర్ డివిజన్‌లోని అక్షయ ఎన్‌క్లేవ్‌లో రూ.43లక్షలతో నిర్మించే రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీహాల్ పనులను పూర్తి చేయాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు కోరగా వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రభాకర్, హరిబాబు, అలెక్స్ శ్రీరాములుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీజ మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

- ఏబీవీపీ నాయకుల ఆరోపణ



నిరసన వ్యక్తం చేస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

హైదర్‌నగర్, జూలై 15(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని ఎస్ఆర్ గాయత్రి కళాశాల విద్యార్థిని శ్రీజ ఆర్టీసీ బస్సు ఎక్కే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ఏబీవీపీ కూకట్‌పల్లి కార్యకర్తలు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కూకట్‌పల్లి విభాగ్ కన్వీనర్ నాగేష్ మాట్లాడుతూ.. ఈ దుర్ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే బస్సుల కొరత ఏర్పడిందని, దీంతో విద్యార్థులు సురక్షితంగా ప్రయాణించలేక ప్రమాదాల బారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీజ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడంతో పాటు బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు భరత్, రాఘవేంద్ర, ధనుంజయ్, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ముఖ గుర్తింపు హాజరు



ముఖ గుర్తింపు హాజరు వేస్తున్న ఈఈ చిన్నారెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 15(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నైజ్) బయోమెట్రిక్ అటెండెన్స్ అమలుకు శ్రీకారం చుట్టారు. మూడు రోజులుగా జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్ల ఉద్యోగుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. మంగళవారం జోనల్ ఈఈ చిన్నారెడ్డి, మూసాపేట సర్కిల్ డీసీ సేవ ఇస్లావత్, జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. త్వరలోనే కుత్బుల్లాపూర్, గాజులరామారం, అల్వాల్ సర్కిల్స్‌లో కూడా ముఖ కవలికలతో కూడిన అటెండెన్స్ కోసం యంత్రాలు అమర్చనున్నారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం తర్వాత తొలిసారిగా కూకట్‌పల్లి జోన్‌లో అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, జూలై 15(ఆంధ్రజ్యోతి): ప్రశాంతిహిల్స్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా బుధవారం పలు ప్రాంతాల్లో విదుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రశాంతిహిల్స్, ఎంజేఆర్ దాబా ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. రాయదుర్గం విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాయదుర్గం, మధురానగర్, పోలీస్‌స్టేషన్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని అధికారులు వెల్లడించారు.


ప్రభుత్వ స్థలంలో వేసిన గుడిసెలు

400 గజాల ప్రభుత్వ స్థలం కబ్జా

గచ్చిబౌలి, జూలై 15(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని నల్ల గండ్ల హుడా ట్రేడ్ సెంటర్‌లో హుడాకు చెందిన 400 గజాల స్థలాన్ని కొందరు కబ్జాచేసి గుడిసెలు వేశారు. స్థానిక నాయకుల ప్రోత్సాహంతో వ్యాపారులు విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం హుడా ప్లాట్లు చేసి విక్రయించగా, లేఔట్‌లో తారానగర్ నాలా వైపు రెండు ప్లాట్లను హుడా స్థలంగా పేర్కొన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న స్థానిక వ్యాపారులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని హుడా ప్రాజెక్టు ఇన్‌చార్జి శ్రీశైలం దృష్టికి తీసుకువెళ్లగా పరిశీలించి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.


సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఐఐటీ హైదరాబాద్

19న ఐఐటీహెచ్‌లో స్నాతకోత్సవం

- హాజరుకానున్న కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్
- 1265 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం

కంది, జూలై 15(ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఈ నెల 19న 14వ స్నాతకోత్సవం నిర్వహించనున్నామని ఐఐటీ హెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ హాజరుకానున్నారు. ఐఐటీహెచ్‌లో బీటెక్, ఎంటెక్, పీహెచ్‌డీలలోని వివిధ విభాగాలకు చెందిన దాదాపు 1265 మంది విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్‌తో పాటు డిగ్రీ పట్టాలను అందజేయనున్నారు. ఇందులో 130 మంది పీహెచ్‌డీ విద్యార్థులు, 550 మంది పీజీ విద్యార్థులు, 550కి పైగా బీటెక్ విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేయనున్నట్లు బీఎస్ మూర్తి తెలిపారు. ఏఐ (కృత్రిమ మేధ)లో మొదటిసారిగా పీహెచ్‌డీ పూర్తి చేసిన విద్యార్థులు పట్టాలు అందుకోవడం విశేషమని ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం 1103 మంది విద్యార్థులకు పట్టాలు అందజేశామని, అందులో నలుగురు గోల్డ్ మెడలిస్టులు ఉన్నారన్నారు.

విస్తరించిన రహదారిపై హైటెన్షన్

- రహదారి మధ్యలో ఉన్న హైటెన్షన్ స్తంభాలను తొలగించని అధికారులు
- ప్రమాదం పొంచి ఉందంటున్న వాహనదారులు
- పట్టించుకోని యంత్రాంగం


మల్కం చెరువు సమీపంలో రోడ్డు మధ్యలో వరుసగా ఉన్న విద్యుత్ స్తంభాలు

రాయదుర్గం, జూలై 15(ఆంధ్రజ్యోతి): రహదారిని విస్తరించిన అధికారులు హైటెన్షన్ విద్యుత్ స్తంభాలను తొలగించడం మర్చిపోయారు. రోడ్డు విస్తరణతో ప్రయోజనం లేకపోగా స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. రాయదుర్గం మల్కం చెరువు వద్ద పాత ముంబై జాతీయ రహదారి వద్ద దుస్థితి ఇది. అయితే స్తంభాలను తొలగించేందుకు రూ.3 కోట్లు ఖర్చవుతుందని అధికారులు అంచానా వేసి చేతులు దులిపేసుకున్నారు. నిధుల మంజూరు, స్తంభాలు తొలగింపుపై మాత్రం ఎలాంటి స్పష్టత లేదు.

విస్తరించినా ప్రయోజనం శూన్యం..

రాయదుర్గం మల్కం చెరువు సమీపంలో రాయదుర్గం ఎన్‌సీసీబీ (నేషనల్ కౌన్సిల్ ఫర్ సిమెంట్ అండ్ బిల్డింగ్ మెటీరియల్స్), దివ్యశ్రీ ఐటీ పార్కు, ఐటీ కంపెనీలకు రాకపోకలు సాగించే పాత ముంబై జాతీయ రహదారిని జీహెచ్‌ఎంసీ అధికారులు గత ఏడాది విస్తరించారు. మల్కం చెరువు సమీపంలో 300మీటర్ల మేర రోడ్డును అభివృద్ధి చేశారు. ఇక్కడ రోడ్డు మధ్యలోకి హైటెన్షన్ విద్యుత్ స్తంభాలు వచ్చాయి. వాటిని తొలగించకుండానే రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేశారు. నానక్‌రాంగూడ, మాదాపూర్, రాయదుర్గం ఐటీ కంపెనీల నుంచి మెహిదీపట్నం, లక్డీకాపూల్‌తో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలకు ఈ రహదారిలో ప్రజలు వెళ్తుంటారు. సాయంత్రం ఐటీ ఉద్యోగులు కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో ఖాజాగూడ చౌరస్తా నుంచి ఆ స్తంభాలు అడ్డుగా ఉన్న చోట అర కిలోమీటరు దూరం వరకు రోడ్డు వాహనాలతో కిక్కిరిసిపోయి ఉంటుంది.

అధిక నిధులు అవసరమనే..

గత పది నెలలుగా స్తంభాలు తొలగించకుండా వదిలేయడంతో రోడ్డు విస్తీర్ణం పెరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. రోడ్డు విస్తరణ కన్నా స్తంభాల తొలగింపునకు అధిక నిధులు అవసరమనే కారణంతో వాటి జోలికి వెళ్లడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ అధికారులకు అంచనా వేసిన నిధులు సమకూరిస్తే స్తంభాలను తొలగించే అవకాశం ఉంటుంది. అయితే అందుకు ఎంతకాలం పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్తంభాలను తొలగించి విస్తరించిన రహదారిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. స్తంభాల తొలగింపులో ఆలస్యానికి గత కారణం తెలుసుకుంటామని, నిధులు మంజూరై పనులు జరిగేలా చూస్తామని శేరిలింగంపల్లి సర్కిల్ ఉపకమిషనర్ ప్రశాంతి పేర్కొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

శ్రీజ మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

- ఏబీవీపీ నాయకుల ఆరోపణ

హైదర్‌నగర్, జూలై 15(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని ఎస్ఆర్ గాయత్రి కళాశాల విద్యార్థిని శ్రీజ ఆర్టీసీ బస్సు ఎక్కే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ఏబీవీపీ కూకట్‌పల్లి కార్యకర్తలు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కూకట్‌పల్లి విభాగ్ కన్వీనర్ నాగేష్ మాట్లాడుతూ.. ఈ దుర్ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే బస్సుల కొరత ఏర్పడిందని, దీంతో విద్యార్థులు సురక్షితంగా ప్రయాణించకలేక ప్రమాదాల బారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీజ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడంతో పాటు బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ నాయకులు భరత్, రాఘవేంద్ర, ధనుంజయ్, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కీళ్ల మార్పిడిలో కీలకంగా 'ఇంటెల్లిజాయింట్'

- మెడికవర్ ఆస్పత్రి డాక్టర్ కృష్ణ కిరణ్



మాట్లాడుతున్న డా కృష్ణ కిరణ్

హైదరాబాద్ సిటీ, జూలై 15(ఆంధ్రజ్యోతి): కీళ్ల మార్పిడిలో ఇంటెల్లిజాయింట్ వైద్య ప్రక్రియ కీలకంగా మారిందని, ఇంటెల్లిజాయింట్ వంటి టూల్స్ సర్జరీ కచ్చితత్వాన్ని మెరుగుపరుస్తాయని మెడికవర్ ఆస్పత్రి తుంటి, మోకాలి మార్పిడి శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ కృష్ణ కిరణ్ తెలిపారు. నోవాటెల్ హెచ్ఐసీసీలో మంగళవారం నిర్వహించిన 'హిప్ మాస్టర్స్ కోర్సు' సందర్భంగా లైవ్ సర్జరీల ద్వారా అవగాహన కల్పించారు. 'ఎ టు జడ్ అబైట్ హిప్' అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కృష్ణ కిరణ్ అధ్యక్షత వహించి మాట్లాడారు. హిప్ మాస్టర్స్ కోర్సు ద్వారా యువ సర్జన్లకు శిక్షణ ఇచ్చి, రోగులకు ప్రపంచ స్థాయి చికిత్స అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు. అమెరికా సహా అనేక దేశాల నుంచి ప్రముఖ ఆర్థోపెడిక్ అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా, దేశవ్యాప్తంగా 200 మందికి పైగా ఆర్థోపెడిక్ సర్జన్లు, ట్రైనీలు పాల్గొన్నారు.


ఆలయాల కమిటీ సభ్యులకు చెక్కులు పంపిణీ చేసిన అనంతరం వారితో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు

బోనాలను ఘనంగా జరుపుకోవాలి

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- ఆలయాల కమిటీ సభ్యులకు నిధుల చెక్కులు అందజేత

హైదర్‌నగర్, జూలై 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా చూస్తుందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను పలు ఆలయ కమిటీ సభ్యులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 92 దేవాలయాలకు రూ.30,61,000 పంపిణీ చేశామని, అందరూ కలిసి కట్టుగా సోదర భావంతో వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఆలయాల వద్ద ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని ఆలయాల కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో ఈవో సత్యనారాయణ, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, నాయకులు రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

హఫీజ్‌పేట డివిజన్ సాయినగర్ డబుల్‌బెడ్‌రూం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే గాంధీని వివేకానందనగర్‌లోని ఆయన నివాసంలో కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కేటాయించినందుకు అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల సముదాయాలకు ప్రహరీ నిర్మించాలని, వీధి దీపాలు, సీసీ రోడ్డు, తాగునీటి బోరు వేయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. త్వరలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల సముదాయంలో పర్యటించి అన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సుదేశ్ కుమార్, ఉపాధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, జనరల్ సెక్రటరీ చంద్రయ్య, జాయింట్ సెక్రటరీ సక్రూ, ట్రెజరర్ నర్సింహారెడ్డి, అడ్వైజర్లు శ్యామ్, నర్సింలు పాల్గొన్నారు.



రోటరీ క్లబ్ కార్యకలాపాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సురేష్‌బాబు

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

గచ్చిబౌలి, జూలై 15(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదల కోసం ప్రభుత్వ పాఠశాలతో పాటు కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని రోటరీ క్లబ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు సురేష్ బాబు అన్నారు. మంగళవారం కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలోని సంస్కృతి హైస్కూల్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి రోటరీ క్లబ్ సేవల ప్రణాళిక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు బాల్యదశ నుంచి కష్టపడి చదవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు



పేట్‌బషీరాబాద్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా బుధవారం ఈ కింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నందక ఆస్పత్రి రోడ్డు, జీఎల్ఆర్ విల్లాస్, సురేఖ సురక్ష ఆస్పత్రి, సెంట్రల్ పార్కు, పురపాలక సంఘం, కొంపల్లి గ్రామం పరిధిలో కరెంట్ ఉండదన్నారు.

గాజులరామారం సబ్‌స్టేషన్ పరిధిలో..

గాజులరామారం : గాజులరామారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని వివేకానంద్ నగర్, రోడా మిస్త్రి నగర్ మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో బుధవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు విద్యుత్ ఉండదని ఏఈ చైతన్య భార్గవ్ తెలిపారు. అలాగే, మధ్యాహ్న 12 నుంచి 2 గంటల వరకు ఇందిరానగర్, ఉషోదయ కాలనీ ఫేజ్-1,2, ఉషాముళ్లపూడి వెనుకలేన్, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో కరెంట్ ఉండదని ఏఈ పేర్కొన్నారు.

సీఎం సహాయనిధి ఎల్‌ఓసీ అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది పేదలకు మేలు జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలువురికి మంజూరైన సీఎం సహాయ నిధి ఎల్‌ఓసీ పత్రాలను లబ్ధిదారులకు బాచుపల్లిలోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన అందజేశారు.

-నిజాంపేట, జూలై 15 (ఆంధ్రజ్యోతి) :

'కార్మికుల ఆరోగ్యం, భద్రతే ముఖ్యం'



పారిశుధ్య కార్మికులకు కిట్లను అందజేస్తున్న కార్పొరేటర్

బషీరాబాద్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రతే తమకు ముఖ్యమని రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి. విజయ్‌శేఖర్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన డివిజన్‌లోని తన కార్యాలయంలో ప్రభుత్వం సరఫరా చేసిన రక్షణ పరికరాల కిట్లను కార్మికులకు అందజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య అధికారిని కవిత, ఎస్ఎఫ్ఏ సత్యవతి, సంక్షేమ సంఘం అధ్యక్షుడు కార్తీకగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించండి: బీజేపీ

పేట్‌బషీరాబాద్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, పురపాలక సంఘం అధ్యక్షుడు సతీష్‌సాగర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కమిషనర్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. వర్షాకాలన్ని దృష్టి పెట్టుకొని సత్వరం ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరితారావు, అసెంబ్లీ కో-కన్వీనర్ శివాజీరాజు, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు బూరుగుబావి అశోక్, కొంపల్లి పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు సూర్యప్రకాష్, కోశాధికారి ఉప్పరి మహేందర్ ఉన్నారు.

'విద్యార్థి దశలోనే భవితను రూపుదిద్దుకోవాలి'

కుత్బుల్లాపూర్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశలోనే భవితను రూపుదిద్దుకోవాలని సేవా భారతి కో ఆర్డినేటర్ ఓం ప్రకాశ్ అన్నారు. చింతల్‌లో మంగళవారం జరిగిన భాగ్యరథి డిగ్రీ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారై విద్యార్థులకు పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ నెవళి వెంకట్‌రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ నల్ల జైశంకర్‌గౌడ్, ప్రిన్సిపల్ నవీన్‌రాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబీర్‌చెరువులో 'వేట'

- సుందరీకరణ పనుల ఫలితం
- వర్షం నీటితో నిండిన చెరువు
- నీరు తేటగా ఉండటంతో చేపల వేట షురూ చేసిన మత్స్యకారులు



చెరువులో చేపలను వేటాడుతున్న మత్స్యకారులు

నిజాంపేట్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో గల అంబీర్‌చెరువులో గతంలో ఎన్నడూ లేని విధంగా చేపల వేట మొదలైంది. ఈ చెరువు ఎప్పుడూ చెత్తాచెదారంతో నిండి దుర్వాసన వస్తూ ఉండేది. మూడుసార్లు సుందరీకరణ పనులు చేపట్టిన అధికారులు చెరువులోని మురుగునీటిని బయటకు తోడేశారు. కాగా, ఇటీవల కురిసిన వర్షాలకు నీరు చేరి చెరువు నిండింది. చెరువులో నీరు నిండుగా ఉండటంతో పాటు తేటగా ఉండటంతో మత్స్యకారులు బోట్లపై చేపల వేట మొదలెట్టారు.



ఆల్విన్ కాలనీలో ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ పోల్స్

ప్రమాదాల నివారణకు చర్యలు

- మూలమలుపుల్లో డివైడర్లు. ప్లాస్టిక్ పోల్స్ ఏర్పాటు

గాజులరామారం, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపడుతున్నారు. ప్రమాదాలు జరుగుతున్న మూలమలుపులను, ప్రధాన రోడ్లను గుర్తించి, డివైడర్లు, ప్లాస్టిక్ పోల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఆల్విన్ కాలనీ, హనుమాన్ ఆలయం, జగద్గిరిగుట్టలోని ప్రధాన రోడ్డులో ప్లాస్టిక్ పోల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, వాహనదారులు రోడ్డుపైకి వచ్చినప్పుడు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని కోరారు. తక్కువ దూరం ఉంది కదా అని రోడ్డు మధ్యలో ఉన్న మూలమలుపుల వద్ద తమ వాహనాలను టర్న్ చేసి ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బంది కలిగించొద్దని, ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెంట్‌ను ధరించాలని, వాహనంపై ముగ్గురు ప్రయాణించకూడదని అన్నారు.

చనిపోతున్నానని చెప్పి.. వ్యక్తి అదృశ్యం



నర్సయ్య

జీడిమెట్ల,జూలై 15 (ఆంధ్రజ్యోతి): భార్యతో గొడవపడి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి ఆ తర్వాత భార్యకు ఫోన్ చేసి తాను చనిపోతున్నానని చెప్పి ఫోన్ స్విచ్చాఫ్ చేశాడు. అతడి ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. జగద్గిరిగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప నివాసి గనిపాక నర్సయ్య (46) కూలీ. ఈనెల 15న ఉదయం భార్యతో గొవపడిన అతను 8 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఆ తర్వాత భార్యకు ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి ఫోన్ స్విచ్చాప్ చేశాడు. కుటుంబ సభ్యులు అతడి కోసం పలుచోట్ల గాలించినా ఆచూకీ తెలియకపో వడంతో జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మతిస్థిమితం లేని మహిళ..



రాజ్యలక్ష్మి

మతిస్థిమితం సరిగా లేని ఓ గృహిణి అదృశ్యమైంది. జీడిమెట్ల పోలీసుల కథనం ప్రకారం..అపురూపకాలనీకి చెందిన రాజ్యలక్ష్మి (30)కి కొంత కాలంగా మతిస్థిమితం సరిగా ఉండటం లేదు. మంగళవారం గుడికి వెళ్లిన ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అన్ని చోట్ల వెతికారు. అయినా ఫలితం లేకపోవడంతో జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాగునీరు రోడ్డు పాలు!

- పగిలిన పైప్‌లైన్.. వృథాగా పోతున్న తాగునీరు
- మరమ్మతులు చేపట్టని అధికారులు



పైప్‌లైన్ పగిలి వృథాగా పోతున్న తాగునీరు

పేట్‌బషీరాబాద్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): తాగు నీరు వృథాగా రోడ్డుపాలవుతున్నా సంబంధిత విభాగం అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని దూలపల్లి నుంచి న్యూజీవీడు సీడ్స్ కంపెనీ మీదుగా కొంపల్లికి వచ్చే రోడ్డులో పది రోజుల క్రితం తాగునీటి పైప్‌లైన్ పగిలిపోయింది. నీరంతా రోడ్డుపై పారుతూ గుంతల్లో చేరి మడుగును తలపిస్తోంది. ఒక కాలనీకి సరిపడేంత నీరు పది రోజులుగా వృథాగా పోతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు, పాదచారులు ప్రశ్నిస్తున్నారు. పైప్‌లైన్ పగిలి తమ కాలనీలకు తాగునీరు రాక ఇబ్బంది పడుతున్నామని, పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టాలని కొందరు అధికారులకు విన్నవించుకుంటున్నా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అన్ని కాలనీలకు నీరు వచ్చేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



అమ్మవారి కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు

ఘనంగా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం

కుత్బుల్లాపూర్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ సుదర్శన్‌రెడ్డినగర్‌లోని రేణుకాఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి, స్థానికులతో కలిసి అమ్మవారికి పూజలు చేశారు. ఒగ్గు కళాకారులు అమ్మవారి జీవిత చరిత్రను కథల రూపంలో ప్రజలకు వివరించారు. అమ్మవారి కల్యాణం అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

దుండిగల్‌లోని గ్రామాలను అభివృద్ధి చేయండి

- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శికి మాజీ ఎమ్మెల్యే కూన వినతి



ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ శ్రీదేవిని కలిసిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

దుండిగల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని దుండిగల్ మున్సిపాలిటీలోని నాగులూరు, డీపోచంపల్లి, దుండిగల్, లంబాడీ తండాల అభివృద్ధికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ మంగళ వారం రాష్ట్ర సచివాలయంలో కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మిస్టేషన్ కార్యదర్శి డాక్టర్ టీకే శ్రీదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దుండిగల్ మున్సిపాలిటీలోని గ్రామాలు అభివృద్ధికి నోచు కోలేదని, కనీసం డ్రైనేజీ లాంటి మౌలిక సదుపాయాలు అధికారులు కలిపించలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ప్రభా కర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామ్‌గౌడ్, కొంపల్లి కాంగ్రెస్ నాయకులు జిమ్మి దేవేందర్, మాజీ సర్పంచ్ గణేష్ పాల్గొన్నారు.

ప్రజాపాలనలో అభివృద్ధి

గాజులరామారం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రజాపాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతోందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని చంద్రగిరి నగర్‌లో రూ. 48 లక్షలతో నూతనంగా రోడ్డు నిర్మించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన కాలనీలో పర్యటించి రోడ్ల దుస్థితిని పరిశీలించారు. కాలనీవాసులు గతంలో తనను కలిసి తమ కాలనీలోని రోడ్లు అధ్వానంగా ఉన్నాయని చెప్పడంతో తాను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా రూ. 48 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని శ్రీశైలంగౌడ్ చెప్పారు.